RNI APTEL / 2006 / 17980 POSTAL REGD. VSP / 142 / 2018 - 2020

# క్రైస్తవనాడు


ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD.NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM.
ఎడిటర్ : వై.కనకరాజు
● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu
Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513

సంపుటి Vol | 13 సంచిక No | 18 2019 మే May | 1-15 పేజీలు Pages | 8 వెల Rate | ₹ 5

CHRISTAVANAADU,
P.B.No. : 2, Old Dairyfarm(Po),
Adarsh Nagar,
Visakhapatnam - 530 040.

యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★



## సర్వశక్తుడు

యేసుక్రీస్తు మూలముననే సమస్తము కలిగిందని ఆయన లేకుండా ఏవిరీలేదని ఆయనే వాక్యమైన దేవుడని ఆయనలో జీవముందనియు పరిశుద్ధ గ్రంథం చెప్తుంది. అందునుబట్టి పరిశుద్ధ గ్రంథాన్ని సాక్ష్యంగా కలిగి క్రైస్తవులు ఆయనను గూర్చి సాధ్యమైనంతవరకు చెప్తారు. అలా ప్రకటింపవలసిన బాధ్యత ప్రతివారిపై



ప్రయత్నంలో ఉంది ఆనందం. ఫలితంలో కాదు.

**- డా.గరికపాటి నరసింహారావు**

తగ్గింపు మన మాటల్లోనే కాదు - జీవితంలో కనబడాలి.

**- చార్లెస్ పి.జాకబ్**
విజయవాడ





ఇల్లంటే
ఇంట్లో వస్తువులు కాదు!
ఇల్లంటే మనుష్యులు

**- కృష్ణ**
'గంగమంగ' సినిమాలో

## ప్రశ్నలు


పాత నిబంధన

1. **'దానియేలు' గ్రంథమునకు గ్రంథకర్త ఎవరు?**
పాతనిబంధన నుండి రెండు రిఫరెన్సులివ్వండి

నూతన నిబంధన

2. **పేతురు 'తాను చెప్పినది తానెరుకయే చెప్పెను' ఎరుగక చెప్పినదేమిటి?**

జవాబులు జూన్ లో



బహుమతి : లిఖితపూర్వక జవాబులు 'క్రైస్తవనాడు'కు ఎవరు ముందు పంపితే వారికి ప్రశ్నకు రూ.500/-లు చొప్పున ఎంఓ ద్వారా పంపుతాం. **డా.జాన్ దేవదాస్,** హైద్రాబాద్

## వీరముష్టోళ్లు?!

**ఆనాథాశ్రమాల పేరిట విలాసాలు వెలగబెడుతున్న మిషనరీలు!**

ఆనాథపిల్లల పెంపకంపేరున విదేశీ స్వదేశీయుల ధనం దండుకుంటూ అందుకు తగిన విధంగా వారి ఆలనా పాలనా చూడక విలాసాలు వెలగబెడుతున్న ప్రతి వారూ దౌర్భాగ్యులే. ఏ దిక్కూలేని పిల్లలకు పట్టెడన్నం పెట్టి చదివించండర్రా అని దాతలు ఉదారంగా డబ్బులిస్తే... వాటిని ఆ పిల్లల అన్నవస్త్ర చదువులకు ఉపయోగించక దోచుకుంటున్నవారు దౌర్భాగ్యులు కారా? అసలే ముష్టి (దానం) అందులో వీర ముష్టి వీళ్లది కాదా అంటున్న అనేక మందికి అట్టి శరణాలయాల నిర్వాహకులు ఏం చెబుతారు? నిర్భయంగా జవాబివ్వగలరా? ఇస్తేనే దేవునివారు. ఇవ్వని వారందరూ సాతాను పిల్లలే! ఇది క్రైస్తవనాయకుల, కాపర్ల ఆధ్వర్యంలో నడిపింప బడుతున్న శరణాలయాలపై రాష్ట్రవ్యాప్తంగా విశ్వాసుల్లో జరుగుతున్న చర్చల సారాంశం. అలాంటివారిని ప్రశ్నించాలి, వారి మోసాల్ని అరికట్టాలి. పట్టి ప్రభుత్వాలకు అప్పగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏమంటారు? **- బ్రదర్ వైకెయార్, హోలీ బైబ్లిసిస్ట్.**

## 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు మంగమ్మ దంపతులు



పెండ్లిరోజు
10-05-2019
జరుపుకుంటున్న సందర్భాన
వారికి మా
**శుభాకాంక్షలు**
-సేవకులు, బంధుమిత్రులు
తెలుగు రాష్ట్రాలు

## క్రైస్తవ సేవకుల ముసుగులో ..మోసాలతో రక్కుటమార విద్యలతో విశ్వాసులకు బురిడీ!

❑ విధవరాండ్ల పెన్షన్ల పేరిట దండుకుంటున్న వారు!

❑ నూనె అమ్ముతారు కొందరు! ❑ రుమాళ్లు అమ్ముతారు మరికొందరు! ❑ స్వస్థత నేనే ఇస్తానంటాడొకడు!

❑ మా దగ్గరకు రండి మీ దు:ఖదినములు సమాప్త మంటాడింకొకడు! ❑ బీదవాడు మా దగ్గరకొచ్చి ప్రార్థించి బాగుపడ్డాడంటాడొకడు! ❑ ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారని... ఇలా ఎన్నో దిక్కుమాలిన ఉదాహరణలు చెప్తాడొకడు!

❑ చేతి కర్రలు వదిలించి నడిపించి చూపుతూ బాగుపడ్డాడని చెప్తాడు మరొకడు!

ఇలా ఎన్నో రకాలుగా ప్రకటించుకుంటారు, వాటిని నమ్మిన అమాయకుల సొమ్ములు దోచుకుంటారు. స్వస్థత లేక బాగుపడిన(?) వారి అడ్రసు మాత్రం చెప్పరు. యేసుక్రీస్తే మిమ్మల్ని స్వస్థపరచగలరు అని మాత్రం అసలే చెప్పరు. మా దగ్గరకు వస్తేనే మీరు బాగుపడతారని మాత్రం తప్పక చెబుతారు. అవునో కాదో గమనించండి! **- బ్రదర్ వైకెయార్, హోలీబైబ్లిసిస్ట్.**

# బాప్టిస్ట్ సంఘాల్లో గొడవలు!

తెలుగు రాష్ట్రాల్లో అనేకచోట్ల బాప్టిస్ట్ సంఘాల్లో గొడవలు జరగడం ఆనవాయితీగా మారిపోవుట కడుశోచనీయం. అలాగే అనేక ఇతర ఫ్రంట్‌లైన్ సంఘాల్లోనేగాక డినామినేషన్లలోనూ గొడవలు జరుగుట పరిపాటిగా మారుతోంది. దానంతటికీ కారణం ఏంటా అని తరచి చూస్తే ఆధిపత్య ధోరణికై ఆ యా సంఘ పెద్దల్లో వెంపర్లాట స్పష్టంగా కనకబడకమానదు. ఇక తగవులన్నీ డబ్బుకోసం అంటారా? దాని గురించి చెప్పనక్కర్లేదు. ఆ డబ్బుకోసమే కదా ఆధిపత్యధోరణికై వెంపర్లాట. ఆధిపత్యంతో దర్పం వెలగబెడుతూ సంఘ సొమ్ములను సొంత అవరాలకు వాడుకొంటూ విలాసాలు వెలగబెట్టేవారూ లేకపోలేదు. అలాంటివార్ని సంఘస్తులు ప్రశ్నిస్తే సంఘాలనుండి వారిని బయటికి పంపడమే ధ్యేయంగా పెట్టుకొనే ప్రబుద్ధుల గురించీ వింటుంటాం. ఎన్నేళ్లైనా సంఘ పెద్దరికం విడవడానికి మనస్కొప్పదు. దానిని నిలబెట్టుకొనేందుకు గ్రూపులు కడతారు. అయినా తామనుకున్నది నెరవేరదనిపిస్తే పోలీస్ స్టేషన్ గడపతొక్కడానికి సంశయించరు.. తుదకు కోర్టుల్లోనే కనబడుతుంటారు. ఇటువంటి చిత్రవిచిత్రాలు ఎన్నో నేడు సంఘాల్లో చూడగలుగుతున్నాం. ఈ గొడవలకు విశాఖ ఏమీ అతీతం కాదు. బాప్టిస్టులకు తల్లి సంఘంగా పేరొందిన ఆంధ్ర బాప్టిస్ట్ సంఘంలోనూ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. మరనేక బాప్టిస్ట్ సంఘాల్లోనూ అటువంటి గొడవలున్నాయి. ఆ యా వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'లో పాఠకులకు అందిస్తాం. అందుక్కారణం - ఇటువంటి గొడవల వల్ల సంఘాలకు వచ్చే చెడ్డపేరును తమ సంఘాలకు రాకుండా మిగతావారు జాగ్రత్తపడాలనే!



# సర్వశక్తుడు

ఉందనియు పరిశుద్ధ గ్రంథంనందు చూస్తాం. అది ప్రభువిచ్చిన ఆజ్ఞగా, ఆయన క్రైస్తవులకు చెయ్యమని అప్పగించిన ఒకే ఒక పనిగా గుర్తించువారే నిజ క్రైస్తవులు. ఆయనను గూర్చి సువార్తగా క్రైస్తవులు, ఇతరులకు ప్రకటించుట లోకవిదితమే. ఎందుకు క్రైస్తవులలా ప్రకటిస్తారు అని ఆలోచిస్తే దానికి లేఖనమిచ్చు సమాధానమెంత గొప్పదో చూసి ఘనపరుద్దాం.

**ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని రాజ్యనివాసులనుగా చేసెను. ఆ కుమారుని యందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది. ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడైయున్నాడు. ★**

ప్రియులారా పై లేఖనభాగం ఆసాంతం జాగ్రత్తగా చదివారని భావిస్తూ యేసుక్రీస్తుని గూర్చి దైవగ్రంథం ఇంకేమి చెప్తుందోనని చూస్తే తరువాత వచనాల్లోనే...

ఆకాశమందున్నవియు భూమియందున్నవియు దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను "సర్వమును" ఆయనయందు సృజింపబడెను. సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను." ఆయన అన్నిటికంటే ముందుగా ఉన్నవాడు" ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు" (కొలస్సీ 1:16,17)

పరిశుద్ధ గ్రంథం మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి ఎంతో చక్కటి సాక్ష్యమిస్తూ ఆయనను 'సర్వశక్తునిగా' నిరూపించుటలేదా?

పరిశుద్ధ గ్రంథం నిరూపణనే ఎందుకంగీకరించాలనే వారికి జవాబిచ్చి ఒప్పించుటకైనను క్రైస్తవులందరు పరిశుద్ధ గ్రంథంను గ్రహించాలి. ఎటువంటి ప్రశ్నకైననూ, పరీక్షకైనను బైబిలు సంపూర్ణంగా నిలబడి తన ఆధిక్యతను నిరూపించుకొనగలదని గ్రహించుట అవశ్యం. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి పరిశుద్ధ గ్రంథమిచ్చు మరొక సాక్ష్యం లేఖనాలలో....

**దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరాకారముగా క్రీస్తునందు నివసించుచున్నది. ★**

దేవుడే ఈ విశ్వాసానికి కారణమని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆస్తికులు నమ్ముదురు. కానీ అదేవుడెలా ఉంటాడని ప్రశ్నిస్తే ప్రశ్న పశ్నగానే ఉండిపోతుంది. ఎందుకనగా దేవుని ఎవరూ చూడలేదని, చూడలేరని అనేక గ్రంథాలు ఘోషిస్తున్నాయి. అనేకుల అభిప్రాయం కూడా అదే. అయితే దేవుని గూర్చి ఎలా తెలుసుకోవాలి, ఆయన సర్వశక్తిమత్వానికై సంబంధించు విషయాలను గూర్చి ఆలోచన లెలా చేయాలి, గ్రహించాలనుకునేవారికి పరిశుద్ధ గ్రంథం శ్రేష్టమైన గ్రంధమని క్రైస్తవులు ప్రకటించుట తెలియనిదెవ్వరికి! దేవుడు మానవులకు తన్ను ప్రత్యక్ష పరుచుకోవాలంటే అవతరించాలి. శరీరుడుగా తన్నుతాను ప్రత్యక్షపరచుకోవాలి. అపుడే మానవ నేత్రాలు చూడగలవు, ఎందుకంటే ఆత్మయైన దేవుని చూచే రీతిగా మానవనేత్రాలు నిర్మింపబడలేదు గనుక, అలా ఎవరైనా భూమిపై ఇంతవరకూ జీవించారా అని చరిత్రనందు చూస్తే... పరిశీలిస్తే... ఒక్క ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే దేవత్వము యొక్క సర్వ సంపూర్ణతతో అనగా సర్వశక్తునిగా, పరిపూర్ణత, పరిశుద్ధతో జీవించినట్లు తెలుస్తుంది. ఎందరో చరిత్రకారుల సాక్ష్యాలు, శిష్యుల, ప్రజల, పరిపాలకుల నాటి రచనలు నేటికి సాక్ష్యంగా లోకాన నిలచి ప్రభువును స్తుతిస్తున్నాయి. ఆయన్ను మానవ చరిత్ర కాలాన్ని లెక్కించుటకు శకపురుషునిగా గుర్తింపజేసాయి. లోకంలో ఎన్ని బిరుదులు ఎందరికున్నను శకపురుషుడు ఒక్కడే. ఆయనే దేవత్వమును దేవతత్వాన్ని లోకానికి చూపిన మార్గదర్శి మనప్రభువైన యేసుక్రీస్తు. అందును బట్టి దైవకుమారుడైన యేసుక్రీస్తును సర్వశక్తునిగా వర్ణించి వ్రాయుటకు ప్రేరణనిచ్చిన తండ్రియైన దేవునికి స్తోత్రములు.

# దేవుని గుండెచప్పుడు



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

**ఊ**హలకందని ఈ మహా విశ్వంలో మనం కళ్ళతో చూస్తున్నది అణుమాత్రం కాగా, అగోచరమైనది అనంతం. అలాగే శతకోటి మహాసాగరాల జలాలను మించి ఉన్న దేవుని కృపలో ఒక నీటిబొట్టును మాత్రమే మనం వాడుకొంటున్నాం. ఆ మాత్రానికే మిడిసిపడుతున్నాం. అతి సామాన్యుడు, అనామకుడు అయిన సౌలు అనే వ్యక్తిని కృపామయుడైన దేవుడు పాతనిబంధన కాలంలో ఇశ్రాయేలీయులకు తొలి రాజుగా నియమించాడు. అయితే తన నియామకం దేవుని కృపవల్ల జరిగిందన్న వాస్తవాన్ని విస్మరించి మిడిసిపడిన సౌలును దేవుడు వారం రోజులకే తిరస్కరించాడు. తల నుంచి వేరయ్యాక కూడా విలవిల్లాడే మొండెంలాగా సౌలు దేవునికి దూరమై కూడా ఆ తరువాత నలభై ఏళ్లపాటు పరిపాలించాడు (1 సమూ 13:13; అపొ 13:21,22), కాని ఈ నలభై ఏళ్ళలో దేవుని మాటలేకాదు, ఆయన గుండె చప్పుడు కూడా వినగలిగిన దావీదును సౌలుకు వారసుడుగా ఇశ్రాయేలు రాజుగా ఎంపిక చేసి దేవుడు శిక్షణనిచ్చాడు.

ఈ నలభై ఏళ్లూ, సింహాసనమున్నా శాంతిలేని బ్రతుకు సౌలుది కాగా ప్రాణ భయంతో కొండకోనల్లో తలదాచుకున్నా దేవుని కృపా వలయంలో దైవికానందాన్ని అనుభవించిన జీవితం దావీదుది. లోకమంతా మన ఒడిలో ఉన్నా దేవుని కృపకు దూరమైతే అది నిజంగానే దుర్భరమైన జీవితం.

అనంతమైన దేవుని కృప మనకు అందుబాటులో ఉండగా దాన్ని వాడుకోకుండా అశాశ్వతమైన వాటికోసం పాకులాడడం భ్రష్టత్వపు లక్షణం. ఒక పూట కూటికోసం జ్యేష్ఠత్వాన్ని అమ్ముకున్న ఏశావుది కూడా అదే ఉదంతం. చరిత్ర నిండా, బైబిలునిండా ఇలాంటి ఉదంతాలెన్నో ఉన్నాయి.

లోకంలో ఘనకార్యాలు చేయడానికి తెలివితేటలు, శక్తియుక్తులు ఉండాలి. లోకంతో చప్పట్లు కొట్టించుకోవడానికి ఇవి చాలు. అయితే మనం సాధించిన విజయాలేవీ మనకు శాంతినివ్వలేవు. ఎందుకంటే శాంతి నివ్వగలిగింది దేవుడు, ఆయన కృప మాత్రమే. అందుకే యేసు ప్రభువు నా శాంతినే మీకనుగ్రహిస్తున్నానని సెలవిచ్చాడు. ఎన్నేళ్ళు బ్రతికామన్నది కాదు ఎంత శాంతితో బ్రతికామన్నది అత్యంత ప్రాముఖ్యమైన అంశం.

సౌలుది నిజంగానే శాంతిలేని జీవితం. ఎందుకంటే అతనిది దైవనియామకమే అయినా దేవుడెక్కడాలేని జీవితం. దేవుణ్ణి, సంఘాన్ని, భార్యను, బిడ్డల్ని వంచిస్తూ, కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ సౌలులాగా అందరితో ఛీ కొట్టించుకుంటూ బతకడం కన్నా, దేవునికి సమీపంగా, ఆయన కృపలో భాగంగా నలుగురితో శభాష్ అనిపించుకుని దేవునికి మహిమ తెచ్చిపెట్టిన దావీదులాగా పదిరోజులు బ్రతికినా అది మేలు.

# నిత్యనివాసం



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

పరలోకమే - నా పౌరసత్వమున్నదేశము - పవిత్రులుండునదె -
నా నిత్య నివాసము.
పరముజీవమునిచ్చు - పరమానందమొసగుదేశం - నా నిత్య నివాసము.
పసిడి సౌధాల - ప్రదీప్తకాంతులున్నదేశం - నా నిత్య నివాసము.
పరిశుద్ధులైన వారుండుదేశం - క్రీస్తుతో కూడ నిత్య రాజ్యమ్ము
సేతురచట అదె - నా నిత్య నివాసము.
పరిశుద్ధ పట్టణం - నా దేశం - నూతన యెరుషలేం - నా నిత్య నివాసము
పట్టణ పునాదులు - పండ్రెండు ముత్యములతో కట్టబడిన నా దేశము - నా నిత్య నివాసము
ప్రభావము - ఘనత - మహిమ - నిత్యము - గొఱ్ఱెపిల్ల క్రీస్తుకే నంచు పొగడబడుచున్న దేశము -
నా నిత్యనివాసము
ఫలములున్నదేశం - అవి నిత్యజీవఫలములు - నిత్యముండునదె - నా నిత్యనివాసము
పరలోకమందున్న నా దేవుని మహిమ గలది నా దేశం - ధగ ధగ మెరియు రత్నములుండునదె -
నా నిత్యనివాసము
ప్రకాశించుటకు -సూర్యుడు చంద్రుడుండని దేశం గొఱ్ఱెపిల్ల దీపకాంతి నిత్యముండునచుట అదె
- నా నిత్య నివాసము
ప్రభువులకు ప్రభువు - రాజులకు రాజు - సత్యవంతుడున్నదేశం - నా నిత్య నివాసము
ప్రభువే - ప్రకాశించుదేశం - యుగయుగములు - నిత్యముండునది నా దేశం - నా నిత్య నివాసం.

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

**<u>పాఠకులకో విన్నపం :</u>** 'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.


• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu
• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513

**ANDHRA PRADESH :** **CHRISTAVANAADU,**
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**TELANGANA :** **CHRISTAVANAADU** C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.


**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# ఇంత నిర్లజ్జగా.. సమర్థింపా?!



క్రైస్తవ సమాజంలో ఈమధ్యకాలంలో బయటపడుతున్న విషయాలవల్ల యేసు నామం ఎంతగా దూషింపబడుతోందో నేను ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. మీవల్ల నానామం అన్యజనుల మధ్య దూషింపబడుతుందని తాను శరీరధారిగా ఉన్నప్పుడే యేసు చెప్పారు. ఆయన నామానికి అటువంటి పరిస్థితి దాపురించకుండేట్లు మనముండాలనే నాడాయన మనల్ని ఆ మాట ద్వారా హెచ్చరించారు. అది ఎరిగి తమ జీవనాన్ని భయభక్తులతో ఇహమందు గడుపుటయే ఆయన పేరు పెట్టుకున్న వారందరికి ఉండాల్సిన లక్షణం. దాన్ని తోసిరాజని నేడు చాలా చోట్ల సేవకుల ముసుగులో చేస్తున్న 'అక్రమాలు' అన్నీ ఇన్నని చెప్పనలవి కాకున్నాయి.

తాము వెళ్తున్న స్థలాల్లో బోధలు వింటున్న విశ్వాసులేమైనా చదువులేనోళ్లా అంటే కాదనే చెప్పొచ్చు. ఉన్నత చదువులేగాక ఉన్నతోద్యోగాలు, వ్యాపారాలు చేసేవారూ అందుంటారు. లోకాన ప్రముఖులుగా గుర్తించబడిన వారూ ఉంటుంటారు. అయినా తమకు బోధించే బోధకుల అక్రమాలు, జుగుప్సాకర చేష్టలు బట్టబయలైనా వారికేం పట్టదు. అదీగాక నిర్లజ్జగా అట్టి బోధకుల్ని సమర్థించేందుకు తెగబడ్డానికీ వెనుకంజ వేయకపోవడం అక్కడక్కడా చూస్తున్నాం, వింటున్నాం. అలా అత్యంత క్రూరమైన స్వభావం గలిగినవారే చేయగలరు. అలాంటి విశ్వాసులు యేసు నామానికి జరిగే నష్టాన్ని ఏమాత్రం పట్టించుకోని కోవకే చెందుతారు. యేసు నామానికేమైతే మాందుకు తమ బోధకుల నామం మాత్రం దూషణపాలు కాకూడదన్న చందాన వ్యవహరిస్తారు. ఇది కడు దౌర్భాగ్యం. అలాంటివారసలు యేసుకి ఏనాటికీ విశ్వాసులు కారు.. కాలేరు. వారు తమ బోధకులకి ఫాలోవర్సు మాత్రమే. ఓ రకంగా చెప్పాలంటే.. సినీయాక్టర్లకున్న పిచ్చి అభిమానుల్లాంటోళ్లు! వారలా మారడానికి కారణం – వారికి బోధించే సోదంతా పరిశుద్ధ గ్రంథానికి ఏమాత్రం సంబంధంలేనిదే. అందుకే దైవ వాక్యమేముంటుంది? దాని భావమేంటన్నది ఏకోశానా ఎరుగని వారిగానే వారు కనిపిస్తుంటారు. ఎన్నేళ్లైనా వారందరిదీ వాక్యంలో అదే స్థితి. అందుక్కారణం – వారికి బోధించేట్లు నటిస్తూ సొమ్ములు కొల్లగొడుతున్న వారి బోధకులే. వారు గొర్రెచర్మం కప్పుకున్న తోడేళ్లని గ్రహించేటప్పటికే జరగాల్సినదంతా జరిగిపోతుంది. కావును విశ్వాసులారా! మీరు విశ్వాసులుగా ఉంటున్నది యేసుకా? లేక మీ దగ్గర రకరకాల గారడీ మాటలతో సొమ్ములు కొల్లగొడుతూ విలాసాలు వెలగబెడుతూ యేసు నామాన్ని దూషణపాలుగావిస్తున్న కాసుగాళ్లగా అన్నది పరీక్షించుకోవాలి.. జాగ్రత్త సుమా! లెక్క అడిగే దేవున్నే మనం పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. ఆయన లెక్కడిగితే మోసగాళ్ల జీవితాలు ఇలానే వీధుల్లో పడతాయి. అందుకు నిదర్శనమే నేడు తెలుగు రాష్ట్రాల్లో సోకాల్డ్ బోధకుల బతుకులు వీధుల్లోకి వచ్చేస్తున్నాయి. ఇక వారేమొఖం పెట్టుకుని బోధిస్తారు.. సిగ్గు విడిచి బోధించినా, వారే మాక్కావాలి అని నిర్లజ్జగా వారియొద్దకే వెళ్లే వారినేమనుకోవాలి? ఆలోచించాలి!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్


**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



మనిషి జీవితంలో ప్రతీ క్షణం, ప్రతీ అణువు తిరిగిరానివే. జీవితంలో కాలానికి ఎంత ప్రాముఖ్యత ఉందో అలాగే మనిషి శరీరంలో ఉన్న ప్రతి కణముకు అంతే ప్రాముఖ్యత ఉంది. కాలాన్ని ఎలాగైతే వెనుకకు తీసుకురాలేమో మనిషి శరీరం కోల్పోయిన ప్రతీ కణాన్ని వెనుకకు తీసుకురాలేరు. అవయవాలనైతే అమర్చగలరు. మనిషి శరీరంలో రోజుకు కొన్ని కోట్ల కణాలు జన్మిస్తూ మరణిస్తున్నాయి. వీటిని ఎలా తీసుకువస్తారు? మన శరీరంలో రోజుకు ఇన్ని వేల కణాలకు జరామరణాలు సంభవిస్తున్నాయని మనకే తెలియదు! పరిశోధకులు తెలిపితే తెలుసుకుంటున్నాం. మనుష్యులకు విజ్ఞానం పెరుగుతున్న కొలదీ శరీరంపై పరిశోధనలు జరిగిస్తూనే ఉన్నారు. వారు తమ పరిశోధనల్లో శరీరంపై పూర్తిగా ఓ ధృవీకరణకు రాకపోవుటను బట్టి చూస్తుంటే మనిషి శరీరం ఎంత అద్భుతమైనదో ఇట్టే తెలుస్తుంది.

*'దేవుడు అవయవములలో ప్రతిదానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను'* ★

ఇప్పటికే కాదుగాని మరెప్పటికీ మనిషి శరీరాన్ని గూర్చి ఎవరూ పూర్తిగా ఓ ధృవీకరణకు రాలేరని పరిశుద్ధ గ్రంథ భాష్యం చెబుతుంది. ఎందుకంటే మానవ శరీర నిర్మాణం దేవుడు చేసిన గొప్ప కార్యం. అంతేకాకుండా మనిషి జీవితంలో బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఇలా ప్రతి విషయమూ ఓ అద్భుతమే. అందులో గతించిన దేన్నీ తిరిగి తీసుకురాలేము. యవ్వనాన్ని జీవించినంతకాలం అనుభవించాలని ఎందరో ప్రయత్నిస్తూనే ఉన్నారు. అందులో సఫలీకృతులు కాలేకున్నారు. అలా ప్రయత్నించుటకు వారి స్వార్థబుద్ధియే కారణమని భావించొచ్చు. అందుకు అట్టివారు డబ్బును ఆధారం చేసుకొని ఎన్నో పరిశోధనలు చేయించారేగాని విజయం సాధించలేకపోయారు. ఎవరైనా చివరకు మరణిస్తారే గాని జీవితంలో వెనుకకు మరలిపోవుట అసాధ్యం. అది తెలియక ప్రయత్నించినవారెందరో వారి యవ్వనాన్ని తిరిగి పొందలేకపోయారు. దేవుడు అందరికీ సమానంగా ఇచ్చినది మనిషి జీవనం. అందరికీ ఒకేలా ఉంటుంది. బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఇవన్నీ ప్రతి మనిషి జీవితంలో జరుగుతున్నాయి. దానిని అనుభవించక శాశ్వత కాలం యవ్వనాన్ని అనుభవించాలన్న కోరిక దురాలోచనతో కూడిన దుష్క్రియే సుమా!

*'మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు అధిక బలమున్న యెడల ఎనుబది సంవత్సరములగును అయినను వాటివైభవము ఆయాసమే దుఃఖమే'* ★

సుఖదు:ఖాలను అనుభవించాలని మనిషి శరీరంలో వాటిని దేవుడు పెడితే, దానిని అదిగమించాలని చేస్తున్న ప్రయత్నాలు తుదకు వారికే వ్యసనమవుట ఖాయం. అలా వృధాచేసే కాలాన్ని దేవుని ఎరుగుటకు, దేవునిలో ఎదుగుటకు ఉపయోగించకపోవుట ఎంతో బాధాకరం. దేవుని తెలుసుకోకుండా జీవితాన్ని ముగించుకొనుట మానవ జన్మకు సార్థకతను చేకూర్చదన్న ఆధ్యాత్మికుల మాటలు వినదగినవే! దేవునిలో ఉండి ఆయన క్రియలను అర్థంచేసుకోని అనేకులు సృష్టికి భిన్నంగా ప్రవర్తిస్తుంటారు. విజ్ఞాన ప్రపంచంలో మనిషి అభివృద్ధి చెందుతున్నాడని అనుకుంటున్నారే గాని దేవుని జ్ఞానంతో సరిపోలిస్తే అజ్ఞానులుగా కనబడతారని ఎరుగకున్నారు. దాన్ని ఎరిగేవారే దేవునికి చేరువౌతారన్నది దేవుని లేఖనం. యేసుక్రీస్తు జీవించిన కాలంలో శాస్త్రులు, పరిశయ్యులు, యాజకులు అలా అనేకులు ఉన్నారు. ఎందరున్నను ఇప్పటికీ క్రైస్తవులమైన మనం నోరార ఉచ్ఛరించే పేరు యేసుక్రీస్తే గాని మరేఒక్కరి పేరు కూడా ఉచ్ఛరించం. యేసుక్రీస్తు దేవుని జ్ఞానాన్ని, ప్రేమను, దేవుని ఉన్నతత్వాన్ని ప్రకటించారే గాని మనుష్యుల విజ్ఞానంలో ఎదిగి దానికోసం తన జీవితాన్ని అర్పించలేదన్నది గమనార్హం. ఇప్పుడు చెప్పండి! యేసుక్రీస్తు గొప్పవారా? ప్రభువుతో పాటు సమకాలీనులై ఉన్నవారు గొప్పవారా? క్రీస్తును మాదిరిగా తీసుకుంటున్న ఇప్పటి క్రైస్తవుల జీవితాలు అలా లేవేందుకు? యేసుక్రీస్తు వలే క్రైస్తవులు కూడా వారి భావితరాలకు మాదిరిగా ఉండాలి కదా. ఉంటున్నారా? అంటే అత్యధికశాతం లేరనే చెప్పాలి. దేవునిలో ఎదగాలని వారిని తన మార్గంలోకి తీసుకువస్తే వారు మాత్రం లోకంలో ఎదుగుటకు ఉత్సుకత చూపుట, వెంపర్లాడుట ఎంత విడ్డూరం. దేవుడు చూస్తూ ఊరుకోరు సుమా! లెక్క అడిగే సమయం ఆయన చేతిలోనే ఉంది. అది గ్రహించి దేవునిలో ఎదుగుటకు వేగిరపడాలి. లేకుంటే ముగింపు జీవితం అతి భయంకరంగా ఉంటుంది. ప్రారంభంలో ఎంత బాగున్నా ముగింపులో పాడైపోతే అది వారి జీవిత గమనాన్నే మార్చి తదుపరి జీవనాన్నే హరిస్తుంది. అందువల్ల ముగింపులో కూడా బాగుండాలంటే అది దేవుని మార్గంలోనే సాధ్యం. గమనిస్తారు కదూ..!

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

## ఏది మన దేశానికిప్పుడు అవసరం?

# నాగరికతా? సౌవార్తీకరణా?

అత్యంత అద్భుతమైన నామమైన నా ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను.

అమితంగా పెరిగిపోవుచున్న జనాభాకు తగినట్లుగా సౌవార్తీకరణ చేయుటలో సంఘము వైఫల్యత చెందింది.

అధిక జనాభా కలిగిన దేశాలలో మన దేశం ఒకటి. మన దేశ ప్రజల అవసరతలను తీర్చుట అనేటటువంటి ఒక గొప్ప సవాలు మనముందున్నది. సాంకేతిక పరిజ్ఞానములోను, విద్యారంగములోను, వైద్యపరం గాను కూడా మన దేశం ఉన్నత శిఖరాలను చేరుకుంది. ఇతర దేశాల వారు కూడా మన దేశ ప్రజలను వారి దేశ అవసరతలకోసం ఆయా రంగాలలో ఉన్నవారిని వాడుకుంటున్నారు. అయితే ఆత్మీయ ఎదుగుదలలో చూస్తే ఇటువంటి ఉన్నతమైన స్థానాలలోనికి వెళ్ళలేకపోతున్నారు. ఇటువంటి ఉన్నత స్థానాలలో ఉండవలసిన వారు చాలా మంది నైతిక విలువలే లేని భయంకరమైన సమాజంలో దిగజారిపోయిన స్థితిలోనున్నారు. మానవుడు శారీరకంగా, సమాజపరంగా, మానసికంగా, ఆత్మీయంగా పతనమవడానికి లేదా దిగజారిపోవడానికి గల కారణం నైతిక విలువలను మరచి అన్యాయము నాశ్రయించి జీవించడమే. ఎక్కడ చూసిన పాపము ప్రతిచోట ఉనికిని కలిగియున్నది. పాపము మానవత్వంపైన ప్రభుత్వం చేస్తుంది. మనుష్యులు అనేక రంగాలలో అన్యాయస్తులు గాను, అక్రమము చేయువారిగాను మారిపోతున్నారు. మతముగాని, విద్యగాని భూమి మీద నివసిస్తున్న ఏ ఒక్క మనుష్యుని జీవితంపై మార్పు తెచ్చే విషయంలో ఎటువంటి ప్రభావాన్ని చూపడంలో విఫలమైపోయాయి. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజపరంగా, ఆత్మీయ జీవితంలో మనముండవలసిన స్థితిలో లేమని ప్రప్రథమంగా మనము గుర్తించ బద్ధులమైయున్నాము. మనుష్యులలో అనేకమంది వారి జీవితాలలో ప్రాముఖ్యతను దేనికివ్వాలో గుర్తించలేక అలక్ష్యం చేస్తున్నారు. ఈ కారణంగా సమాజంలోనే కాదు సంఘములో సహితం నిరాశ చెందిన వారు, ఓడిపోయినవారు, కృంగిపోయిన వారుగా ఉన్నారు.


బిషప్.ఎం.ఎ.పాల్

విద్య మరియు మత సంబంధిత సంస్థలలో కూడా ప్రయోజనం లేని నాయకత్వము కారణంగా ఈనాడు మనదేశం అనేకమైన సమస్యలకు నిలయంగా మారింది. అనేక సమస్యలనెదుర్కొంటుంది. ఉన్నతమైన స్థానాలలో అనర్హమైన వ్యక్తులు ఉండటాన్ని గుర్తించిన యువతరం ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నైతికవిలువలనేవి పూర్తిగా దిగజారిపోయినట్లే. ప్రస్తుత దినాలలో వైఫల్యాలన్నిటికీ మించిన వైఫల్యత ఏమంటే దేవుని సంఘము మతాచారాలకు, మావన ఆజ్ఞలకు ప్రాధాన్యత నివ్వడం.

'ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురుగాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు' (మత్తయి 15:9)

నిష్ణాతులు, గొప్ప తలాంతులు గలవారు, విద్యావంతులు ఉన్నారు గాని, అందరూ దేవుని చేత అభిషేకించిన వారు కారు.

ఇటువంటి సంకట స్థితిలో నున్న దేశాన్ని దృష్టిలో నుంచుకొని నానాటికీ పెరిగిపోతున్న జనాభా యొక్క అవసరతలను తీర్చవలసిన బాధ్యత సంఘము మీదనే ఉన్నదను విషయాన్ని గుర్తించాలి. విసిగి వేసారి, అలసి సొలసి యున్న మనుష్యుడు తిరిగి ప్రశాంత జీవన విధానంలోనికి నడిపించబడుట అనే గొప్ప ఉజ్జీవం సంఘములో రావాలి. క్రైస్తవులు ఇటువంటి అనుభం లోనికి రావడం ఒక నూతన జీవిత విధానాన్ని సంతరించుకోవడం. ఈ సమృద్ధి యేసుక్రీస్తు నందు వాగ్దానము చేయబడినది. ఇలాంటి ఉజ్జీవము ఒక్క నూతన పరచబడటమేకాదు గాని పెరిగిపోతున్న భయంకరమైన పాపమును గూర్చి ఒప్పింపజేస్తుంది. పాప ప్రక్షాళన చేసి నూతన జీవితాన్ని యిస్తుంది. అంతేకాక ఆరోపించుటకు అవకాశములేని మరియు అత్యంత అవశక్యమైన దేవుని వాక్యమునకు స్పందించేలా చేస్తుంది.

'ప్రత్యక్షత' అనేది దేవునితో గల సన్నిహిత సంబంధ బాంధవ్యాలు కలిగియుండుట ద్వారా కలుగుతుంది. మానవ పద్ధతులకు, మానవ సలహాలకు అతీతమైనది దేవుని సంఘమునకిచ్చిన ప్రత్యక్షత. ఆ దర్శనమును సంఘము కోల్పోయినదనునది మనందరికీ తెలిసినదే. ప్రత్యక్షత లేనిచో ప్రజలు నశిస్తారు. కాబట్టి 'నశించిపోవుచున్న కోట్లాదిమంది ప్రజలను రక్షణలోనికి నడిపంచాలి' అనేటటువంటి ఆది సంఘపు దర్శనమును ఈనాటి సంఘము తిరిగి పొందాలి. కనుక మన దేశము యొక్క తప్పనిసరి అవసరత నాగరికత కాదు, సౌవార్తీకరణ. సౌవార్తీకరణ సంఘము యొక్క ఊపిరి. ఇది యేసుక్రీస్తు జనన, మరణ, పునరుత్థానముల వలన సంఘమునకు ఇవ్వబడింది. ప్రపంచ శాంతి, సంతోష, సమాధానాలు యేసుక్రీస్తు ద్వారానే తప్ప మరెవరి ద్వారా రానేరావు. ఈ శుభవార్త వలననే మానవులు పాపము, రోగము, దుష్టశక్తుల ప్రభావం నుండి విముక్తులవుతారు. కులము, జాతి, తెగ, మతము మరియు సంస్కృతి అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరిని ప్రభావితం చేయగలిగే శక్తి ఈ శుభవార్తకు ఉన్నది. సంఘములో ఉన్న జనులను దూసుకొని పోయే అనుభవములోనికి ఉజ్జీవమే తీసుకెళుతుంది.

సౌవార్తీకరణ ద్వారా మన తరములోనే ఒక గొప్ప మార్పును చూడగలం. 'సౌవార్తీకరణ' అనేది ఒక కార్యక్రమం కాదు. ఇది పరిశుద్ధాత్ముని కార్యము. ఇది మహిమా యుక్తమైన అద్భుతమైనటువంటి పరిశుద్ధాత్ముని యొక్క పరిచర్య.

నశించిపోవుచున్న ఈ కోట్లాది మంది ప్రజలను సువార్త ద్వారా స్పందింపచేయుటకు ఇప్పుడున్నటువంటి ఏ మానవ పద్ధతిని గాని, నీవు కాక వేరొక మంచి పురుషుని కొరకు గాని లేక స్త్రీ కొరకు గాని ఎదురు చూచుటలేదెందుకనగా ఆ దేవుడు మానవ పద్ధతులను, మంచి వారని పిలువబడే వ్యక్తులను కాదు అభిషేకించేది. అసంపూర్తిగా ఉండిపోయిన ఈ పనని దేవుని కొరకు సమర్పించుకొని, దేవునికి లోబడి, ఆయన పై ఆధారపడి, నమ్మకంగా పనిచేసే వారి కొరకు ఎదురు చూస్తున్నాడు.

మహిమాయుక్తమైన ఈ పరిచర్యలో నీవెంతవరకూ పాలుపంపులు పొందుతున్నావు? ఈ సత్యవాక్యము నందు వేరుపారి స్థిరపరచబడవలెనని నా ఆశ మరియు ప్రార్థనయైయున్నది.

దేవుడు నిన్ను దీవించును గాక!

## దేవుడు - కుటుంబాలకే దేవుడు

# కట్టడాలకు కాదు!

నీ కట్టడాలను నీవెంతగా ప్రేమిస్తావో అంతకు మించిన ప్రేమ ఆయనచే నిర్మితమైన మన శరీరంపై ఆయనకుంటుంది. కాబట్టి ఆయన మన శరీరాన్ని రక్షించగలరు.. రక్షిస్తారు.. రక్షిస్తూనే ఉన్నారు. దాన్ని నిలబెట్టుకోవాలన్నా, కాపాడుకోవాలన్నా ఆయన ఉగ్రత రాకుండా చూచుకోవాలి. అందుకు చేయాల్సింది చాలా సుళువే. ఆయన వల్ల ఇవ్వబడింది ఆయన కోసం, అక్కరలు గల మరనేకుల కోసం ఈ శరీరంలో మనమున్నప్పుడే ఖర్చు చేయాలి. దేవుని ప్రేమించు వారికిది చాలా సుళువు. కానీ, లోకాన్ని ప్రేమించు వారికి బహుకష్టం. అట్టి వారే తమకివ్వబడినవెన్నో అనుభవించక అర్ధాంతరంగా లోకాన్ని వీడుతారు. అందుక్కారణం - వారికి దైవరక్షణ, శిక్షణ లేకుండుటేనన్నది పరిశుద్ధ గ్రంథం చదివి గ్రహించేవారు, ధ్యానించేవారూ ఇట్టే గ్రహించగలరు. ఇందుకు సంబంధించినట్లుండే.. మనుషులకు, వస్తువులకు తారతమ్యాలు తెలిపే ఓ మాటను తెలుగు సినిమాలో చూడగలం. సినిమాలని మనలో అనేకులు అవహేళన చేస్తూ తీసిపారేస్తుంటారు. వీళ్లన్నదే నిజమైతే సినిమావాళ్లకున్నపాటి అవగాహన, దైవజ్ఞానం బోధిస్తున్నాన్న అనేకులకు ఉండకపోవుట కడుశోచనీయమే. సినిమాలోనున్న ఆ మాటేంటో చదివేయండి మరి.

**దేవుడు మనుష్యుల్ని ప్రేమించడానికి, వస్తువుల్ని వాడుకోడానికి సృష్టించాడు. కానీ, మనుష్యులు వస్తువుల్ని ప్రేమిస్తున్నారు. మనుష్యుల్ని వాడుకుంటున్నారు.**

'పిల్లజమిందార్ ' చిత్రంలో నటుడు అవసరాల శ్రీనివాస్ చెప్పిన ఈ మాట ఎంతో ఆలోచింపజేస్తుంది కదా! మరి దేవుని జ్ఞానమైన పరిశుద్ధ గ్రంథం ఇంకెంత ఆలోచింపజేస్తుందో గ్రహించాలి. అందుకే మా ఈ వివరణ. - బ్రదర్ వై. కనకరాజు.

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- సూర్యునికి అతి దగ్గరగా ఉన్న గ్రహం బుధుడు.
- తూర్పు నుండి పడమర వైపు తిరిగే గ్రహం శుక్రుడు.
- ప్రపంచాన్ని 24 సమయాభావ ప్రాంతాలుగా విభజించారు.
- సూర్యుని కాంతి భూమిని చేరుటకు పట్టుకాలం 8.3నిమిషాలు.
- ఇండియన్ స్టాండర్డ్ టైమ్‌కు నిర్ణయించబడిన రేఖాంశం 82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశం.
- మకర రేఖకు, కర్కాటక రేఖకు మధ్యన ఉండి సూర్యరశ్మిని ఎక్కువగా గ్రహించే ప్రదేశం అత్యుష్ణమండలం.
- గ్రీన్‌విచ్ కాలమానం కంటే భారత కాలమానం 8 గంటలు ముందుంది.
- కుజుడు బృహస్పతికి మధ్యలో తిరిగే చిన్న గ్రహాలను ప్లానేటాయిడ్స్ అంటారు.
- కక్ష్యలో సూర్యుని నుంచి అత్యంత దూరంగా చంద్రుడు ఉంటే అఫోజి అని పిలుస్తారు.
- శుక్రుడుని మార్నింగ్ స్టార్ అని పిలుస్తారు.
- విశ్వంలో విరివిగా దొరికే మూలకం హైడ్రోజన్.
- సౌర కుటుంబంలో అత్యంత వేగమైన బుధ గ్రహం సూర్యునికంటే ముందుగా ఉదయించి ఆలస్యంగా అస్తమిస్తుంది.
- నవ గ్రహాలలో అందమైన గ్రహం నీటిలో తేలియాడే గ్రహం శని.

### భారతీయం

- ఖిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని సోవియట్ యూనియన్ దేశ సహకారంతో స్థాపించారు.
- దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఉంది.
- స్వర్ణచతుర్భుజి పథకం జాతీయరహదారులకు సంబంధించింది.
- భారతదేశంలో అత్యధికంగా నౌకాయాన యోగ్యమైన జల మార్గాలున్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్.
- భారతదేశంలో కాలువల ద్వారా రవాణా మార్గం అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది.
- భారతదేశంలో నదీ సంబంధమైన ఓడరేవు కలకత్తా.
- భారతదేశంలో అత్యంత లోతైన భూ పరీవేష్టిత నౌకాశ్రయం విశాఖపట్నంలో ఉంది.
- సహారా అంతర్జాతీయ విమానాశ్రయం ముంబయి నగరంలో ఉంది.
- బీహార్, జార్ఖాండ్ రాష్ట్రాలకు కేటాయించిన పిన్‌కోడ్ మండలం సంఖ్య 8.
- యురేనియంని పసుపు పచ్చని కేక్ (Yellow cake) అని అంటారు.
- కాక్రపార అణువిద్యుత్ కేంద్రం గుజరాత్ రాష్ట్రంలో ఉంది.

### జి.కె.

- ప్రపంచంలో అతి పెద్ద విమానాశ్రయము రియాద్ (సౌదీ అరేబియా) లోని కింగ్‌ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయము
- ప్రపంచంలో ఎత్తైన విమానాశ్రయము టిబిట్‌లోని 'లాసా' విమానాశ్రము
- ప్రపంచంలో అతి పెద్ద చర్చ్ వాటికన్ సిటీలోని బసాలికా చర్చ్
- ప్రపంచంలో అతి పెద్ద రైల్వే స్టేషన్ న్యూయార్క్‌లోని గ్రాండ్ సెంట్రల్ రైల్వేస్టేషన్
- ప్రపంచంలో అతిపెద్ద రైల్వే ప్లాట్‌ఫారమ్ ఖరగ్‌పూర్‌లోని రైల్వే ఫ్లాట్‌ఫారమ్
- ప్రపంచంలో అతి పెద్ద గ్రందాలయం వాషింగ్టన్‌లోని కాంగ్రెస్ లైబ్రరీ
- ప్రపంచంలో అతి పెద్ద దేశం రష్యా
- ప్రపంచలో అధిక జనాభాగల దేశం చైనా
- ప్రపంచంలో అతి పెద్ద ఎడారి సహారా ఎడారి
- ప్రపంచంలో అతి పొడవైన నది నైలునది
- ప్రపంచంలో అతి పెద్ద ఖండం ఆసియా
- ప్రపంచంలో అతి చిన్న ఖండం ఆస్ట్రేలియా
- ప్రపంచంలో అతి పెద్ద సముద్రం పసిఫిక్
- ప్రపంచంలో అతి లోత్తైన సముద్రం పసిఫిక్
- ప్రపంచంలో అత్యంత ఎత్తైన పర్వత శిఖరం ఎవరెస్ట్ (హిమాలయాలు)
- ప్రపంచంలో అత్యంత ఎత్తైన పీఠభూమి టిబెట్ పీఠభూమి

## చాకిరేవు

-ఎడిటర్

# బతుకు భయంలో బోధకులు? వారి చుట్టూ బౌన్సర్లు (బాడీగార్డులు)?!

తెలుగు రాష్ట్రాల్లో టివిల ద్వారానో.. రుమాళ్లు, నూనెలు తదితర వస్తువులు అమ్ముకోవడం ద్వారానో లేక సంఘాలు కట్టాలి, తమకోసం తమ కుటుంబాలకోసం సామ్రాజ్యాలు (?) నిర్మించాలన్న భ్రష్టకోరికతోనో.. విశ్వాసుల్ని బురిడీ కొట్టించి.. కొటిస్తూ పబ్బం గడుపుకొంటున్న బోధకులెందరో బతుకు భయంతో కొట్టుమిట్టాడుతున్నారన్న చర్చలు ఊపందుకొంటున్నాయి. అందుకు తగ్గట్లే ఆ యా బోధకులు తామెక్కడ ఉంటున్నారో.. తమ భార్యాబిడ్డలు ఎక్కడుంటున్నారో కూడా ఎవరికీ తెలియకుండేట్లు బహు జాగ్రత్తలు తీసుకొంటున్నారని వింటున్నాం. వారి గురించి ఆ యా బోధకుల సంఘ విశ్వాసులకే తెలీదు. కొన్ని చోట్ల ఆ సంఘపెద్దలకు సహితం ఆ సంగతులు తెలియదు.

బోధకులు రహస్యంగా అనగా తమ నివాసం, తదితర విషయాలు మరుగుచేయాల్సిన అవసరమెందుకు? ఇది అనేకుల ప్రశ్న! యేసు, ఆయన శిష్యులు నాడు అందరిలోను తిరిగారు. అందరియెడల తమ ప్రేమను చాటారు. తమ క్రియల్ని అందరి ఎదుట చేసారు. అందుకే తనను బంధించడానికొచ్చిన సైనికులతో – నేను మీ మధ్యనే ఉన్నాను కదా అని యేసు అన్నట్లు పరిశుద్ధ గ్రంథము సాక్ష్యమిస్తుంది. మరి నేడు అనేకమంది బోధకులు ప్రజలతో ఎందుకు మమేకమవలేకున్నారు? విశ్వాసుల్ని.. అక్కరగలవారిని దర్శించట్లేదు ఎందుకు? అందుక్కారణం – వారికున్న డబ్బే అంటున్నారెందరో! డబ్బు భయం పట్టుకుంది వారికి. ఎవరేమి చేస్తారో, ఎవరేమి అడుగుతారో, ఇవ్వకుంటే ఏమౌతుందో అన్న బెంగ ఆ యా బోధకుల బతుకుల్లో సుస్పష్టంగా చూడగలం అన్నది వారిని దగ్గరగా గమనించే వారి చర్చల్లో సారాంశం.

బోధకుల చుట్టూ బౌన్సర్లు (బాడీగార్డులు) కనబడుట వింత! కడుశోచనీయం!! వారినోటంట మనల్ని కాచేవాడు దేవుడు. ఆయన కునకడు నిద్రపోడన్న బోధ నిరంతరం ప్రవాహంలా వెల్లువెత్తుతుంటుంది. "విశ్వాసుల్నేమో దేవుడు రక్షిస్తాడా! వీళ్లనేమో బౌన్సర్లు రక్షిస్తారా!!" అన్న ఆలోచన ఆ యా బోధకులకుగాని, వారినే గుడ్డిగా అనుసరించే లేక అభిమానించే విశ్వాసులకు కలుగకుండుట దౌర్భాగ్యం కాదంటారా? పోనీ ఆ యా సంఘాల్లోనున్న విశ్వాసులేమైనా అక్షరజ్ఞానం లేనోళ్లా? అంటే కాదనే చెప్పగలం. అందు ఎందరో ఉన్నత చదువరులు, ఉన్నతోద్యోగులు, వాపారస్తులు, సమాజంలో పలుకుబడి కలిగినవారూ కనబడుతుంటారు. కనీసం వారైనా తమ బోధకులు చేస్తున్నది దేవుని చిత్తానుసారమా కాదాయని ఆలోచించి పరీక్షించాల్సిన అవసరం లేదంటారా? ప్రతిదాన్ని, ప్రతీవారిని, తుదకు తమ్మును తామే నిరంతరం పరీక్షించుకుని దేవునికిష్టులుగా బతకమనే పరిశుద్ధగ్రంథం ఘోషిస్తోందన్నది వారికి కనబడదా? ఇది వాక్యంలో పట్టున్నవారి ప్రశ్న! హితవు కూడాను!! అటువంటి హితోక్తులు వినుట శ్రేయస్కరం. అలా పరీక్షించుకొంటూ తమ్ముతాము నిరంతరం దేవునికి అప్పగించుకొంటూ బతికే బోధకులున్న సంఘాల్లోనున్న విశ్వాసులు ధన్యులు. వారు ఎవర్నీ మోసం చేయరు.. వారినెవరూ మోసగించలేరు. అలాంటి'వారందరూ' సేవకు సహకరిస్తూనే ఉంటారు. అందు తన మన భేదం చూడరు. సేవ దేవునిది అన్న నిజాన్నెరిగిన వారై అందరికీ సహకరిస్తూ యేసుకు శిష్యుల్లా లోకాన ఓ వెలుగు వెలుగుతారు. ప్రియ సంఘమా (అంటే మనమే.. బిల్డింగులు కావు) ఇప్పటివరకు వేరేవిధంగా ఉన్నారేమో! ఓసారి చూసుకోండి.. బతికున్న ప్రతిదినం మనల్ని మనం వాక్యానుసారం సరిచేసుకొంటూ సాగి'పోదాం'! సమాజానికి యేసు, నాడున్న ఆయన శిష్యుల్లా బోదిద్దాం.. సహకరిద్దాం. అలాంటి వారెవరికీ బౌన్సర్లు ( బాడీగార్డులు) రక్షణగా ఉండాల్సిన అవసరం లేదు.. రాదు. దేవుడే రక్షకుడు.. శిక్షకుడు అని ఎరుగుటే విజ్ఞుల లక్షణం. దేవునిలో అలా ఉన్న వారందర్నీ సాటి సమాజం ప్రేమిస్తుందేగాని హాని చేయదు. అలాంటి దేశంలోనే, దినాల్లోనే మనమున్నాం. దేవుడు తద్వారా ప్రజలు, ప్రభుత్వాలు ప్రేమించి కాచి కాపాడే స్థితికి బోధకులు ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బోధకుల జీవనం ఆ విధాన సాగితే విశ్వాసుల జీవనమూ అదేవిధానాన్ని లోకానికి కనబరుస్తుంది.

క్రైస్తవ బోధకులు, నాయకులు, విశ్వాసులు ఇలా ఎవరైతేనేం అందరం దేవుని రక్షణతో మున్ముందుకు సాగుతూ మన తర్వాతి తరాలకొక మాదిరి ఉంచిపోదాం.. బౌన్సర్ల సంస్కృతి మనకు అనుసరణీయం కాదు. అటువంటి మాదిరి క్రైస్తవ సమాజానికి అలవర్చుట తగదన్నవారెందరో. వారి మాటల్లోగల నిజాయితీని అందరూ గుర్తించాలి. ఇప్పటికిది సశేషం.

● యేసు అంటే ఖాళీ సిలువేనా? (అది చెక్కో లేక ఇనుపముక్కో స్తోమతుంటే వెండి బంగారాలో అవచ్చుగాక!)

● పరిశుద్ధాత్మ అంటే పావురం (పక్షి) అని చూపుతూ చెప్పే దౌర్భాగ్యపు బోధలు ఇంకెంతకాలం? బోధకులారా మీరు మారరా? విశ్వాసుల్ని మారనివ్వరా?

**యేసుక్రీస్తుని కలిగున్నవారిని ఎవరూ మోసగించలేరు!**

**వారు ఎవర్నీ మోసం చేయరు!! ..అవునా? కాదా? ఆలోచించాలి!**

– బ్రదర్ వైకెయార్, హోలీ బైబ్లిసిస్ట్.

## మే...నాడు! History... 'MAY'!

**01 మే**

- క్రీ.శ. 1930లో ఆక్స్‌ఫర్డ్ (ఇంగ్లాండ్)కు చెందిన చిన్నారి వెనీషియా సూచన మేరకు ప్లూటోకు ఆ పేరు అధికారంగా పెట్టారు.
- క్రీ.శ. 1931లో అప్పటికి ప్రపంచంలోనే అతి ఎత్తైన కట్టడంగా పేరొందిన 'ఎంపైర్ స్టేట్ బిల్డింగ్' ప్రారంభం.
- క్రీ.శ. 1960లో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల ఏర్పాటు.
- క్రీ.శ. 1956లో జోనాస్‌సాక్ బృందం అభివృద్ధి చేసిన పోలియో మందు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

**02 మే**

- క్రీ.శ. 1952లో ప్రపంచపు మొట్టమొదటి జెట్ ఎయిర్ లైనర్ 'డి హ్యావిల్లాండ్ కోమెట్' లండన్ నుంచి జొహెన్నస్‌బర్గ్ (దక్షిణాఫ్రికా)కు పయనమైది.
- క్రీ.శ. 1968లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (ప్రజా భవిష్య నిధి) బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించింది.
- క్రీ.శ. 1997లో టోనీబ్లెయిర్ బ్రిటన్ ప్రధానిగా ఎన్నికయ్యాడు. 185ఏళ్ల బ్రిటన్ పార్లమెంట్ చరిత్రలో అత్యంత పిన్నవయస్సు(44)లో ప్రధాని అయిన వ్యక్తి బ్లెయిర్.

**03 మే**

- క్రీ.శ. 1939లో ఆక్సిజన్ సిలిండర్ల సాయం లేకుండా 'ఫూ దోర్జీ' అనే భారతీయుడు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించాడు.

**04 మే**

- క్రీ.శ. 1865లో హత్యకు గురైన మూడువారాల తర్వాత అబ్రహాంలింకన్ భౌతికకాయాన్ని ఖననం చేసారు.

**08 మే**

- క్రీ.శ. 1866లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గోపాలకృష్ణ గోఖలే జన్మించారు.
- క్రీ.శ. 1986లో ఎవరెస్టు పర్వతం ఎక్కిన మొదటి విజేత టెన్సింగ్ నార్కే మరణించారు. 8

**10 మే**

- క్రీ.శ. 1981లో భారత్ (ముంబాయి)లో తొలి డే/నైట్ వన్డే మ్యాచ్ జరిగింది.

**15 మే**

- క్రీ.శ. 1803లో గోదావరి నదిపై ఆనకట్ట నిర్మించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా మిగిలిపోయిన ఆర్థర్ కాటన్ జననం.

Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016

**రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్** రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com

Email : rajnrajscharitabletrust@gmail.com

# చెడు ఆలోచనలు



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

మనిషి హృదయములో నుండి చెడు ఆలోచనలు, తలంపులు బయలుదేరి మనిషిని అపవిత్రపరుస్తాయి. క్రీస్తు రక్తములో కడుగబడిన విశ్వాసులు చెడు ఆలోచనలు జయించాలి. ప్రతి ఆలోచన ఒక విత్తనము వంటిది. చెడు ఆలోచన నీ హృదయములోకి రాగానే దానిని ప్రభువు నామములో బంధించాలి; హృదయములో నాటుకొని మొలకెత్తి ఎదిగిపోయి వటవృక్షమై నీ స్వభావమును వ్యక్తిత్వమును మార్చివేస్తుంది. నీవు పాపమునకు ఈడ్వబడి దేవునికి దూరమై విశ్వాసభ్రష్టుడవై పోతావు. హృదయము నిండిన దానిని బట్టియే నీ మాటలు, ఆలోచనలు, క్రియలు ఉంటాయి. కాబట్టి నీ హృదయము దేవుని వాక్యముతో, పరిశుద్ధాత్మతో నింపబడితే హృదయములో నుండి చెడు ఆలోచనలు రావు గాని సద్విషయములు, దేవుని గూర్చిన తలంపులు, దేవుని మాటలే వస్తాయి. నీ ఆత్మీయ జీవితమును పాడుచేసే చెడు ఆలోచనలను వేర్లతో సహా పెరికి పారవేయాలి.

ఇస్కరియోతు యూదా ప్రభువు శిష్యుడుగా పిలువబడ్డాడు. అపవాది అతని హృదయములో ప్రవేశించి చెడు ఆలోచన పుట్టించాడు. యూదా ఆ చెడు ఆలోచన తొలగించుకోనందున అది అతనిని భయంకరమైన పాపమునకు ప్రేరేపించింది. పాపము మరణమునకు దారితీసింది.

**'వారు భోజనముచేయుచుండగా ఆయనను అప్పగింపవలెనని సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదా హృదయములో అపవాది ఇంతకుముందు ఆలోచన పుట్టించియుండెను.'** – యోహాను 13:2

నరుని హృదయములో అనేకమైన ఆలోచనలు పుడతాయి. పుట్టేవన్ని కూడ పెరుగుతాయి. చెడు ఆలోచనలను పెంచి, పోషించకుండ వాటిని మొదట్లోనే పెరికి వేయాలి. యూదా హృదయములో ప్రభువును అప్పగించాలని దురాలోచన పుట్టింది. 30 వెండి నాణెముల కొరకు ప్రభువును అప్పగించి విశ్వాభ్రష్టుడైపోయాడు. ఉన్నతమైన దేవుని ఏర్పాటునుండి పడిపోయాడు. ఆత్మహత్య చేసికొని ఉరికొయ్యపై నుండి పడి ప్రేగులు బయటకు వచ్చి చనిపోయాడు.

**'అతడు తలక్రిందుగాపడి నడిమికి బద్దలైనందును అతని పేగులన్నియు బయటకి వచ్చెను.'**

– అపొ.కా. 1:18

యూదా హృదయములో పుట్టిన చెడు ఆలోచనను తొలగించుకొనకుండ దానిని అనుసరించినందున అది అతని భయంకరమైన చావుకు కారణమైంది. అందుకే చెడు ఆలోచనలు నీ హృదయంలో ప్రవేశించకుండ నీవు దేవుని సన్నిధిలో ప్రార్థించాలి. వ్యభిచార తలంపులు, దురాలోచనలు, పరుల సొమ్ము ఆశించడము, దొంగతనములు, ఇతరులను దోచుకోవడము, హత్యలు, ఈర్ష్య, అసూయ, ద్వేషము, పగతీర్చుకోవడము ఇతరులకు కీడు కల్పించాలనే అనేకమైన చెడు తలంపులు హృదయములో ప్రవేశించినప్పుడు వెంటనే యేసురక్త ప్రోక్షణ క్రిందికి రావాలి. ప్రతి చెడు ఆలోచనను క్రీస్తు రక్తము ద్వారా చెరపట్టి బంధించాలి. ప్రతి పాపమునకు పరిహారము యేసురక్తమే. యేసు రక్తమే ప్రతి విధమైన దుర్నీతి నుండి నిన్ను పవిత్రపరుస్తుంది.

**'మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను. ఏలయనగా మేకలయొక్కయు ఎడ్లయొక్కయు రక్తమును మైలపడిన వారిమీద ఆవుదూడ బూడిదె చల్లుటయు శరీరశుద్ధి కలుగునట్లు వారిని పరిశుద్ధపరచినయెడల, నిత్యుడగు ఆత్మ ద్వారా తన్ను తాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.'** – హెబ్రీ **9:12–14.**

పాత నిబంధన కాలములో పాపము చేస్తే, గొఱ్ఱెలు, మేకలు, కోడెలు బలిగా అర్పించి ఆ రక్తము ద్వారా పాప విమోచన పొందేవారు. క్రొత్త నిబంధనలో పవిత్రుడు, పరిశుద్ధుడు, నిర్దోషి, నిష్కల్మషుడు అయిన యేసుక్రీస్తు సర్వమానవాళి యొక్క పాపముల కొరకు ఆయన రక్తమును పాపవిమోచన క్రయధనముగా అర్పించాడు. క్రీస్తుయొక్క రక్తము నిర్జీవక్రియలను విడిచిపెట్టడానికి మనస్సాక్షిని శుద్ధి చేస్తుంది. నీ హృదయములో చెడు ఆలోచనలు వస్తే వెంటనే క్రీస్తు రక్తముద్వారా కడుగబడి మనస్సాక్షిని శుద్ధి చేసుకోవాలి.

చెడు ఆలోచనలు అలాగే నీ హృదయములో ఉండనిస్తే అవి క్రియలుగా మారిపోతాయి. పక్షులు అప్పుడప్పుడు నీ తలపై నుండి ఎగిరిపోతుంటాయి. ఆ పక్షులను ఎగిరిపోనివ్వకుండ నీ తలపై గూడుకట్టుకొని గ్రుడ్లు పెట్టేవరకు వాటిని అనుమతించకుండ పారద్రోలాలి అని ఓ భక్తుడు అంటాడు. అలాగే చెడు ఆలోచనలు నీ హృదయములో ప్రవేశించి క్రియలుగా మారకముందే వాటిని చెరపట్టి బంధించాలి. క్రీస్తు రక్తముద్వారా కడగబడి పరిశుద్ధపరచబడాలి.

**'నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును. నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనస్సు గ్రహించుచున్నావు.'** – కీర్తన 139:2

**'దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము. నిత్యమార్గమున నన్ను నడిపింపుము.'** – కీర్తన 139:23,24

దావీదు భక్తుడు – నా హృదయమును పరిశోధించి నా ఆలోచనలు తెలిసికొనుమని ప్రార్థిస్తున్నాడు. నాలో తలంపు పుట్టకమునుపే నీకు తెలుసు; నీకాయాసకరమైన మార్గము నాలో నుండి తొలగించి నిత్యమార్గములో నన్ను నడిపించుమని ప్రార్థించాడు. అలాగే మనము కూడ మన హృదయంలోనుండి చెడు తలంపులు తొలగించుమని పశ్చాత్తాప హృదయంతో ప్రార్థించాలి. దేవుడు తప్పక సహాయం చేస్తాడు.

దేవునితో సహవాసము కలిగియుండటానికి మానవుని సృజించాడు. కాని ఆ మానవుడు చెడు తలంపులతో నిండియుండుట చూచి దేవుడు తన హృదయములో నొచ్చుకున్నాడు. మానవులను ఎందుకు సృష్టించానని సంతాపపడ్డాడు.

**'నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.'**

– ఆదికాం. 6:5

దేవుడు నోవహుకు ఓడ సిద్ధము చేయుమని సెలవిచ్చినప్పుడు ఓడ వెలుపల లోపల కీలు పూయుమని ఆదేశించాడు. బయట నీరు ఓడలోకి ప్రవేశించకుండ కీలు పూయమన్నాడు. అలాగే ఈ పాప ప్రపంచములో పాపము నీ హృదయములోనికి ప్రవేశించకుండ దేవుని వాక్యము, ప్రార్థన అనే కీలును నీ హృదయమునకు పూయాలి. యేసు రక్తము నీ మనస్సాక్షిని శుద్ధి చేస్తుంది. అప్పుడు చెడు ఆలోచనలకు నీ హృదయంలో చోటు ఉండదు.

మనుష్యుడు స్వాభావికంగానే చెడు ఆలోచనలు కలిగినవాడు. పాపములోనే నా తల్లి నన్ను గర్భము ధరించిందని దావీదు భక్తుడంటాడు. మీ హృదయంలోనుండి వచ్చే చెడు ఆలోచనలు నిన్ను అపవిత్రపరుస్తాయి.

**'దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు వేశ్యాంగమనములు దొంగతనములు అబద్ధసాక్ష్యములు దేవదూషణలు హృదయములో నుండియే వచ్చును.'** – మత్తయి 15:19

**యేసు** ప్రభువు కొండమీద ప్రసంగములో **'హృదయశుద్ధిగలవారు ధన్యులు. వారు దేవుని చూచెదరు'** అని చెప్పాడు. హృదయశుద్ధి లేకుంటే నీవు చేసే ప్రతి పని విఫలమైపోతుంది. చిత్తశుద్ధితో ఏ పని చేసినా విజయము పొందుతావు. నీ హృదయపు ఆలోచనలు పవిత్రంగా ఉంటే నీ మార్గములు కూడా సరాళమైపోతాయి. యథార్థవంతుల త్రోవ రాజమార్గము. నీ హృదయపు ఆలోచనలు సరిగా లేకుంటే నీ ప్రార్థనలు దేవుడంగీకరించడు. అందుకే నీ హృదయంలోని అపవిత్రత అంతా తొలగించుకొని దేవుని ఆశీర్వాదములు పొందాలి. హృదయశుద్ధి గలవాడు పది పట్టణములు వశపరచుకొన్న పరాక్రమశాలివలె ఉంటాడు. నీవు బ్రతుకు దినములన్నిటను ఏ మనుష్యుడు నీ యెదుట నిలువలేడని యెహోషువకు దేవుడు వాగ్దానము చేశాడు. హృదయశుద్ధి గలవారికి దేవుడు ఎల్లప్పుడు తోడుగా ఉండి వారి ప్రార్థనలన్నీ సఫలపరుస్తాడు. నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై బహుబలముగలిగి యుంటుంది. నిన్ను నశింపజేసే చెడు ఆలోచనలు చెరపట్టి బంధించాలి. ఇంట్లో చిన్న ఎలుక ఉంటేనే వెదకి పట్టుకొని చంపివేస్తాము. ఎందుకంటే అది ఇంట్లో వస్తువులన్నిటిని పాడుచేస్తుంది. అలాగే నీ హృదయమును పాడుచేసే చెడు ఆలోచనలు తొలగించుకోవాలి.

**'మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవునియెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవై యున్నవి.మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండనచేయ సిద్ధపడి యున్నాము.'**

– 2కొరింథీ. 10:4–6

దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించే ప్రతి ఆటంకమును పడద్రోసి ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లుగా చెరపట్టి, సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన చేస్తామని అపొ.పౌలు అంటున్నాడు. నీ ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టాలి. నీకు ఒక పాపపు ఆలోచన రాగానే వాక్యమనే ఆత్మఖడ్గంతో దానిని ఛేధించాలి. రక్షణయనే శిరస్త్రాణం, నీతియనే మైమరపు, విశ్వాసమనే డాలు, సమాధాన సువార్తవలనైన సిద్ధమనస్సు అనే జోడు, వాక్యమనే ఆత్మ ఖడ్గమును ధరించుకొని సాతానుడిని ఎదిరించాలి.

దేవుడు ఆలోచనకర్త, ఆయన నీ మీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పి నిన్ను నడిపిస్తాడు. ఒకవేళ చెడు ఆలోచనలు నీకు వచ్చిన వెంటనే యేసు నామములో బంధించి విడుదల పొందాలి. వాటిని జయించాలి.

**'మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి'.** – ఫిలిప్పీ 4:8

నీ హృదయమంతా చెత్తతో నింపుకొనవద్దు. సత్యమైనవి, మాన్యమైనవి, పవిత్రమైన విషయములతో నీ హృదయం నిండియుండాలి. దేవుని గూర్చిన తలంపులు, ఆయన కార్యములు, పరిశుద్ధ దేవుని వాక్యముతో నీ హృదయం నింపుకోవాలి. చెత్తకు ధాన్యముతో పనిలేదు. చెత్తను వేరుచేసి ధాన్యమునే కొట్టులో నింపుకుంటారు. అలాగే మంచి ఆలోచనలతో నీ హృదయం నిండియుండాలి. చెడు ఆలోచనలు తొలగించుకోవాలి.

**'ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును.'** – ఫిలిప్పీ 4:6,7

ప్రతి విషయంలో ప్రార్థన విజ్ఞాపనలచేత కృతజ్ఞతా పూర్వకముగా మన విన్నపములు దేవునికి తెలియజేస్తే అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము మన హృదయములకు, తలంపులకు, ఆలోచనలకు కావలియుండి రక్షిస్తుంది. మనము ప్రార్థించే వ్యక్తులుగా ఉన్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు మనకు సహాయం చేస్తాడు. నీ హృదయమునకు తలంపులకు కావలియుండి ఏది మంచో, ఏది చెడో, ఏది అవసరమో, ఏది అనవసరమో నీకు తెలియజేస్తు నిన్ను నడిపిస్తాడు.

**'మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి.'**

– రోమా 13:14

శరీరేచ్ఛలను నెరవేర్చుకోవాలంటే ఆలోచన రాగానే వెంటనే యేసు నామములో దానిని జయించాలి. విశ్వాసులు, ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొన్నవారు. గనుక అన్నిటి మీద అత్యధిక విజయము పొందాలి. మన దేవుడు జయశాలి. ఆయన లోకమును జయించాడు. మనము దుష్టుని చేతిలో ఓడిపోయి పతనమైపోతే దేవుని నామమునకు మహిమ కలుగదు. ఏ విషయములోనైనా, ఏ కార్యమైనా యేసుక్రీస్తునందు జయము నిశ్చయము, దేవుడు నీ కోరికను సిద్ధింపజేసి నీ ఆలోచనలు యావత్తు సఫలపరుస్తాడు. అందుకే నీ గురించి, కుటుంబము గురించి, నీ పిల్లల గురించి ఎప్పుడూ శ్రేష్టమైన ఆలోచనలే కలిగియుండాలి. దేవుని సేవించాలి. పరిశుద్ధాత్మచేత నింపబడి దేవుని వాక్యమందించాలనే కోరిక ఉన్నా ఆయన తప్పక సఫలపరుస్తాడు. దేవుని చిత్తానుసారమైన ప్రతి ఆలోచనను ఆయన నెరవేరుస్తాడు. దురాలోచనలు, పాపపు యోచనలు నీ హృదయంలో ఉంటే తొలగించుకోవాలి. పరిశుద్ధాత్మ బలము పొందుకొని పాపమును జయించాలి. పరిశుద్ధాతమ శక్తి అంటే అల్లరి చేయడము కాదు. దేవుడు అల్లరికి కర్తకాడు. పరిశుద్ధాత్మతో నింపబడితే సమస్తమును జయించాలి, ప్రభువు కొరకు ఎలాంటి త్యాగము చేయుటకైనా సిద్ధముగా ఉండాలి. బాధలు, నిందలు, ఉపద్రవములు, శ్రమలు, కరవు, హింసలు, అవమానములు, దు:ఖము అన్నిటిని సహించగలిగి అన్నిటిలో జయముపొంది ప్రభువు నామమును మహిమపరచాలి. ప్రభువు కొరకు గొప్ప కార్యములు చేయాలి. సాతాను తంత్రములు పడగొట్టాలి. జయశాలురుగా ముందుకు సాగడమే పరిశుద్ధాత్మ శక్తియైయున్నది. చెడు ఆలోచనలు, పాపపు తలంపులకు నీ హృదయంలో చోటివ్వకుండ వాటిని చెరపట్టి క్రీస్తుకు లోబడాలి.

They shall become one flesh
Christian Marriage Bureau
a part of
SAM KUMAR INTERNATIONAL MINISTRIES

క్రైస్తవ వివాహ సంబంధాల పరిచయం

మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?
మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?

అయితే మమ్ములను సంప్రదించండి.

దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజి బ్యూరోను సంప్రదించండి.

మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.

మా ప్రత్యేకతలు :
- మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
- ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
- మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
- విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత

పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు Whatsapp చేయండి.




www.samkumar.org.in

# వాగ్దానాల్లో ముందంజ! నేరవేర్చుటలో వెనుకంజ?

**మీరిట్టి కోవలో ఉన్నారేమో? సరిచూచుకోండి... ఉంటే సరిచేసుకోండి!**

క్రైస్తవులు ఇలా ఉండరాదంటోంది బైబిలు. జాగ్రత్త! దేవుని వాక్యానికి వ్యతిరేకులుగా ఉండొద్దు. వాగ్దానాలు చేసి నెరవేర్చుటలో వెనుకంజ వేసినవారు లేఖనాలకు వ్యతిరేకులై తమ బ్రతుకుల్లో పొందాల్సిన దేవుని ఆశీర్వాదాలను పోగొట్టుకున్నట్లే! అందువల్ల వాగ్దానాలు చేసే ముందే ఆలోచించుకోండి. - బ్రదర్ వైకెయార్

Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4

NGO CONSULTENCY
Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.

Advt.

Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com
PRAISE THE LORD
Cell: 9494026841

# ప్రార్థనా శక్తి



**డా.పి.బి.మనోహర్**
తెనాలి

నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమై బహుబలముగలదై యుండును (యాకోబు 5:16)

పాస్టర్ సుధీర్ చక్కగా ప్రసంగం చేస్తారని పేరు పొందారు. ఆయన సంఘము క్రమేపీ పెద్దదయింది. ఆయన ప్రసంగం వినటానికి అనేకులు తరలి వచ్చేవారు.

ఆయన ప్రసంగం చేయునప్పుడు ఒక వృద్ధుడు చివరి బెంచీలో కూర్చొని ఉండేవాడు. అతనిని ఎప్పుడు చూచినా కళ్ళు మూసుకునే ఉండేవాడు. తాను ఇంత ఆసక్తికరమైన ప్రసంగము చేస్తున్నా ఆ వృద్ధుడు నిద్రపోతున్నాడని సుదీర్ విసుగుకొనేవారు. ఒకరోజు సుదీర్ దేవునిని ప్రార్థిస్తూ "ప్రభువా! నాకు యింత మంచి జ్ఞానము ఇచ్చినందుకు వందనములు. నీవిచ్చిన జ్ఞానము వలననే నేను ఇంత చక్కని ప్రసంగము చేయగలుగుతున్నాను. అనేక మందిని మార్చగలుగుతున్నాను" అన్నారు. అప్పుడు ప్రభువు స్వరము అతనితో "నీ ప్రసంగము వలన అనేకులు మారుట లేదు. ప్రజల హృదయాలు కదిలింప బడుటకు కారణము చివరి బెంచీలో కూర్చుని ప్రార్థిస్తున్న వృద్ధుని విజ్ఞాపనలే" అని పలికింది.

జీన్ వేనియర్ అనే భక్తుడు "ప్రపంచములో గొప్ప విషయములు జరుగుటకు ఎవరికీ తెలియని వ్యక్తుల ప్రార్థనయే కారణము. నేను పలికే ప్రతి మాటకు ముందు అనేక మాటలను దేవునితో పలకాలి. ప్రజల కొరకు దేవుని యొద్దకు నేను వెళ్లాలి. ప్రజల యొద్దకు దేవుని కొరకు వెళ్లాలి" అని అన్నాడు. సువార్త మర్మమును ధైర్యముగా తెలియజేయుటకు నేను మాటలాడ నోరు తెరచినప్పుడు దానిని గూర్చి నేను మాటలాడ వలసినట్లుగా ధైర్యముతో మాటలాడుటకై వాక్శక్తి నాకు అనుగ్రహింపబడునట్లు నా నిమిత్తము పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు అని పౌలు భక్తుడు కోరుచున్నాడు. (ఎఫెసీ 6:19,20)

# బ్రదర్ × డాక్టర్... మీకేది ఇష్టం?

క్రైస్తవుల్లో అనేకులు డాక్టర్లుగా చలామణి అయిపోతున్నారు. డాక్టర్లంటే మెడికల్‌కు సంబంధించిన వారనుకునేరు! వీరంతా డాక్టరేట్ పట్టాపుచ్చుకున్న వారట! ప్రతీ బోధకుడూ/బోధకురాలూ తమ పేర్లకు ముందర డా. అని రాయించుకుంటున్నారు. అందులో కొందరు బైబిలుకు సంబంధించిన వేవో వ్రాసి డాక్టరైతే, మరి కొందరివి సేవాప్రరంగా ఇచ్చే గౌరవ డాక్టరేట్లట! వీటిని, మరికొన్ని పనికిమాలిన సర్టిఫికేట్లు ఇచ్చేందుకు బోగస్ కాలేజీలు వీధికొకటి వెలిసాయి. ఈ కాలేజీల వారికి కావల్సింది కేవలం ధనం మాత్రమే. అదిచ్చిన వారందరికి రెవరెండ్లు, బిషప్‌లు, డాక్టరేట్లు ఇచ్చేస్తుంటారు. అడిగితే మా సర్టిఫికేటు ఫలానా దానికి ఉపయోగపడుతుంది.. దానికెంతో విలువుందని చెప్పట్లేదు కదా బ్రదర్ అంటుంటారు. ఇటువంటి ధౌర్భాగ్యపు బైబిలు కాలేజీల వల్ల ఆత్మజ్ఞానం, అక్షరజ్ఞానం లేనివారు సహితం పై బిరుదులు పొందేస్తున్నారు. అవన్నీ సేవకు ఎందుకూ కొరగావని అనేక ప్రాంతాల్లో కాలేజీలు నడిపేవారే చెబుతున్నా గ్రహించరు. సేవకు బిరుదులు అక్కర్లేదు. తమ పేరుకు ముందు 'డాక్టర్' అని కనబడుట వల్ల అనేకులు లోకాతిశయం, అల్పసంతోషం పొందగలుగు తున్నారేమో గాని శాశ్వత సంతోషం బైబిల్లో దేవుని మనస్సు ఎరిగిన వారెవరూ పొందలేరు. క్రైస్తవేతరుల్లో ఇదో చర్చకు అనేక చోట్ల దారితీస్తుంది. చాలా ప్రాంతాల్లో... 'బ్రదర్ మీ క్రైస్తవుల్లో అందరూ డాక్టర్లేనా? డాక్టరేట్ పొందుట అంత సులువా?' అంటూ ఇతరులు ప్రశ్నిస్తుంటారు. అవును మరి, ఓ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాలన్నా, గౌరవ డాక్టరేట్ పొందాలన్నా ఎంత కష్టతరమో వారికి తెలుసు. కాబట్టే వారలా ప్రశ్నిస్తున్నారు. ఇది మనలోనూ కొందరికి తెలుసు. యూనివర్సిటీల ద్వారా డాక్టరేట్లు వీళ్లకు, ధనాపేక్ష గల వీరి సేవకు వచ్చుట అసంభవం. అందువల్ల కాలేజీ ఏదైతేనేం మనకు డాక్టరేట్ ఇస్తుంది కదా! తీసేసుకుందామన్న ధోరణే క్రైస్తవ్యంలో ప్రబలుట కడుశోచనీయం..హేయం! మన పేరుకు ముందర 'బ్రదర్' అని ఉండుటే ఎంతో ఆశీర్వాదకరం. ఇది బైబిలు చెప్పిన 'సత్యం'. బ్రదర్ అంటే మనం యేసుక్రీస్తు ప్రభువుకు తమ్ముళ్లం, చెల్లెళ్లం అని అర్థం. దాన్ని త్రోసిరాజని లోకాన్ని అనుసరిస్తూ పరలోక ఉద్దేశ్యాన్ని తృణీకరించుట లోకాతిశయం. ఇట్టి అతిశయం తర్వాతి దినాల్లో అంతకంతకూ అట్టివారిని సేవలో దిగజార్చి లోకంలో కృంగదీస్తుంది. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే అట్టి 'డాక్టర్లు' చెడి'పోయారు'. మీరా కోవలో ఉన్నారేమో సరిచూచుకోండి. ఉంటే సరిచేసుకోండి.

లోకాన్ని క్రైస్తవులు అనుసరించరాదన్నది దేవుని మాట. లోకమే క్రైస్తవులను గౌరవించి, వారి మార్గాన్ని అనుసరించాలన్నది దేవుడు మనకు బైబిలు ద్వారా నిరంతరం చూపుచున్నబాట. పేరుకు ముందర 'డాక్టరేట్లు' తదితర 'బిరు దులకై' వెంపర్లాడతారో లేక యేసుక్రీస్తు వలే లోకానికి ఉపయోగపడుతూ మంచి సేవకునిగా గుర్తించబడతారోనన్నది అట్టివారే ఆలోచించుకోవాలి. దేవునికి లోబడాలి. లేకుంటే బైబిలన్నట్లు నాశనపాత్రులై'పోతారు'. జాగ్రత్త సుమా!

**ఇద్దరు లేక ముగ్గురు!**

**నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సినిమాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కడు ధౌర్భాగ్యమంటున్నారు దేవుని వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు - బ్రదర్ వై.కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.**



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.